ఆంధ్రభూమి వివిధ వార్షికసంచిక

ఆదివారం 20-2-1966

పాతోపదేశం

ఒక గ్రామంలో ఇవాన్ అనే రైతు నివసించుచుండెను. గ్రామంలో అందరికంటె కష్టపడి పనిచేసేవాడు. అతనికి ముగ్గురు కుమారులున్నారు. అంతా కష్టపడి పనిచేసేవాళ్లే. పెద్దవాడికి పెండ్లి అయినది. రెండవవాడికి పెండ్లి ప్రయత్నాలు చేస్తున్నారు. మూడవవాడు కూడా పెద్దవాడైనవాడు. పొలంపనులు చేస్తున్నాడు. ఇవాన్ భార్య కూడా తెలివిగలది. అన్ని విషయాలలో పొదుపుగా వుంటుంది. పెద్దకోడలు కూడా చాలా కష్టపడి పనిచేస్తుంది. అంతా సుఖంగానే కాలం గడుపుతున్నారు. ఆ కుటుంబంలో ఇవాన్ తండ్రి మునలివాడు ఉబ్బసంరోగంతో ఏడు సంవత్సరాలనుంచీ బాధపడుతున్నాడు. మునలాడికి మాత్రం అన్ని సపర్యలు చేయాలి. ఇవాన్‌కు మూడు గుఱ్ఱాలు, ఆవు, దూడ, పది హేను గొఱ్ఱెలు ఉన్నాయి. తిండానికి సమృద్ధిగా గింజలున్నాయి. భార్య, కోడలు, పొలం పనులకు సహాయపడుతూ, కుటుంబానికి అవసరమైన వస్త్రాలను నప్పయిచేసే వాళ్లు. పొలం దున్నుట మొదలగు వ్యవసాయపనులన్నీ ఇవాన్, కుమారులు చేసేవాళ్లు. అయితే ఇవాన్ యింటి ప్రక్కన ఉన్నగార్డ్‌కుమారుడైన గ్రేబ్రియల్‌తో విరోధంవున్నది.

గార్డ్ జీవించినంతకాలంఇవాన్ కుటుంబాలు కలిసిమెలిసి వుండేవాళ్ళు. పరస్పరం సహాయంచేసుకొనేవాళ్ళు. ఏ పొరుపుపొచ్చుమూలకుండాఅన్యోన్యంగా జీవించేవాళ్లు. కొడుకులు పెత్తనదారులైన పరిస్థితులు మారినాయి. చిన్న చిన్న తగాదాలు ప్రారంభమై పెద్దవిగా మారినాయి. ఇవాన్ కోడలు ఒక కోడిపెట్టను పెంచుతున్నది. ఆపుర్రు పంట గుడుగాసు కోడిగుడ్లను ప్రోగు చేస్తున్నది. అయితే ఒకరోజు మాత్రం కోడి. పిల్లల అల్లరికారణంగా ఎగిరిప్రక్క యింట్లో గ్రుడ్డును పెట్టింది. ఆసంగతి కోడలకు మొదట్లో తెలియలేదు. అందరిని అడిగి తెలుసుకొన్నతర్వాత ప్రక్క యింటికి వెళ్ళింది. కోడిని చూచింది. ఈ లోగా గ్రేబ్రియల్ తల్లి వచ్చి "ఏం కావాలి?" అని అడిగింది.

"అవ్వా మా కోడి మీ యింట్లో గ్రుడ్డు పెట్టింది. నీవు చూడలేదా?" అన్నది.

"మా కేమి తెలియదమ్మా మాకూ కోళ్ళువున్నాయి అని గ్రుడ్డు పెడుతున్నాయి. మా కు యితర్ల వాటితో అవసరంలేదు"

ఇవాన్ కోడలికి కోపం వచ్చింది. కాలుగు మాటలు అన్నది. గ్రేబ్రియల్ తల్లి కూడా వడ్డీతోనహా శాపనార్థాలు అప్పగించింది. ఇదదూరాలికి పెద్దతగాదా పడ్డారు. నీళ్ళు తెచ్చుకొనుటకు పోయిన ఇవాన్ భార్య అటువైపువస్తూ తగాదా చూచి కోళ్ళను చేసికొన్నది. ఈ లోగా గ్రేబ్రియల్ భార్య గబగబా బయటకు వచ్చి ఉన్నవీ లేనివీకల్పించి దూషణ ప్రారంభించింది. అంతాకలిసి పెద్ద గందరగోళంగా అరుచుకుంటూ, ఉంట్టుకుంటూ బజారున పడ్డారు. ఒకరిజుట్టు ఒకరు పీక్కుంటూ ఒకరికొకరు ఒకరు లాక్కుంటూ దెబ్బలాటకు దిగారు. పొలాన్నుంచి తిరిగి వస్తున్న గ్రేబ్రియల్ యీ తగాదాచూచి భార్యకు వత్తాసుగా తగాదాలో దిగాడు. ఇదిచూచి ఇవాన్, అతని కొడుకు తగాదాలో కొరబడ్డారు. ఇవాన్ మంచి బలవంతుడు అందరిని పట్టుకుంటూ తోసుకుంటూ ముందుకు వెళ్లి గ్రేబ్రియల్ గడ్డాన్ని బలవంతంగా లాగాడు. ఈ తగాదా నిలువుచేయుటకు కొంతమంది కల్పించుకొని అతికష్టమీద యిరువర్గాలను విడదీశారు.

ఈ తగాదా యింతటితో సమసిపోలేదు. ఇవాన్, గ్రేబ్రియల్ గడ్డాన్ని గుంటుంపల్లకొంత జుట్టు ఊడివచ్చింది. అది గ్రేబ్రియల్ లాగివేసుకొని జాగితంలో పొట్టం కట్టుకొని కోర్టులో పిర్యాదు చేసుటకు వెళ్లాడు. అతని భార్య యిరుగుపొరుగువారితో ఇవాన్ కుటుంబాన్నిగురించి లేనిపోని నిందారోపణలు చేసి, వాళ్లను గెలిరియాకు పంపాలని పట్టుదారం చేసింది. ఈ సంగతి విన్న ఇవాన్ తండ్రి తగాదాలు పెరుగుటకు ప్రయత్నించే కలహప్రియవాడు ఆ ముసలాడి శాంతి ప్రవర్తనాలు ఎవ్వరూ పట్టించుకోలేదు. చిన్న చిన్న విషయాలను గురించి పిల్లలవలె తగాదాలు పడటం మంచిది కాదు. అయినా యిందులో తగాదా పడాల్సిన విషయం ఏమిటి? ఒక గుడ్డు-దాని విలువ ఎంత? దెబ్బడి ఎవరికి నష్టపోయినా యిబ్బందులు అయినా పడుగువారు పొరబాటున నూటతూలినారే అనుకుందాం. తప్పు పడుటకు ప్రయత్నించాలిగాని తగాదాకు పడితే వచ్చేదేమిటి? మనంకూడా పాపం పంచుకుంటాంగదా మనల్ని కూడా పాపాత్ములంటారుగదా - యిక మన నుంచి ఏమిటి? కోపాన్ని పెంచుకుంటే యింకా పొరుపాలు పెరిగి అధోగతికి దారి తీస్తుంది" అంటూ ఇవాన్ తండ్రి తన కుటుంబానికి చెప్పాడు. అయినా ఈ మునలాడి మాటలు ఎవ్వరూ ఖాతరు చేయలేదు. పొరుగువానిముందు తల వొంచటం ఇవాన్‌కు కూడా సమ్మతంగా లేదు. "చూడండి వాడి కొడుకు వాడి కొట్టాన్ను ఎట్లా చింపివేశాడో - వాడి గడ్డం వాడే పీక్కొని వాడిద చెబుతున్నాడు. నేను కూడా కోర్టుకు వెళ్లుతాను." అన్నాడు ఇవాన్.

జిల్లా కోర్టులో విచారణ జరిగింది. యిదంతా జరుగుతుండగా గ్రేబ్రియల్ బండి మేకు ఒకటి పోయింది. అదిఇవాన్ కొడుకు దొంగిలించాడని అన్నారు. అందుకు సాక్ష్యాన్ని పోగుచేసి కోర్టుకు వెళ్లారు. ప్రతిరోజూ ఏదో ఒకటి కల్పించుకొని రెండు కుటుంబాలు తగాదా పడటం పరిపాటి అయిపోయింది. వారి వారి పిల్లలు కూడా పెద్ద వాళ్ళను చూచి ఒకరి నొకరు దూషించుకోవటం ప్రారంభించారు.

మూలం;

టాల్‌స్టాయ్

అనువాదం

ఎన్. ఎస్. రావు

ఆడవాళ్ళు మగవాళ్ళు వైరంగావుంటూ అనవసరంగా ఉత్సాహం పెంచుకొని పంచాయితీకోర్టు మొదలుకొని హైకోర్టు వరకు దావాలు చేసికొన్నారు. విచారణే న్యాయాధికారులు కూడా విసుగెత్తి పోయినారు. తుదకు ఇవాన్‌కు జరిమానా విధించారు. అప్పటి నుంచి ఇవాన్‌కు గేబ్రియల్‌కు వైరం పెరిగిపోయింది. కుళ్ళకులవలె పోట్లాడటం ప్రారంభించారు. ఒక కేసులో ఇవాన్ ఓడిపోతే మరొక కేసులో గేబ్రియల్ ఓడిపోయేవాడు. అతనికి కూడా జరిమానా. తైలుశిక్ష విధింపబడినది. ఇరువర్గాలకు కోసతాపాలు అశాంతి మేరకు పెరిగిపోయినాయి. ఒకరికొకరు సాధించాలని అవకాశకుటిల యత్నాలు చేస్తున్నారు. ఈ రకంగా ఆరు సంవత్సరాలు గడిచినాయి. ఇవాన్ తండ్రి ముసలాడుమాత్రం మంచి సలహా చెబుతూనే ఉన్నాడు. "నాయనలారా! నా మాట వినండి మీరు చేసేది నిదానంగా ఆలోచించండి - ఈర్ష్యాద్వేషాలు పనికి రావు-మానుకోండి-కష్టపడి పనిచేయండి ఊర్ధ్వను పెంచుకొన్నకొద్దీ అది మానవుడ్ని కృంగదీస్తుంది." అంటూ ముసలాడు చెబుతూవుండేవాడు, కాని ఆ మాటలు ఎవ్వరూ విన లేదు.

ఏడోవ సంవత్సరం వచ్చింది. ఒక పెండ్లి వందర్వంలో ఇవాన్ కోడలు గ్రేబ్రియల్ తట్టుపడ్డారు. గ్రేబ్రియల్ గుఱ్ఱాన్ని దొంగిలించిన దొంగ అని ఇవాన్ కోడలు గ్రేబ్రియల్‌ను అవమానపరిచింది. గ్రేబ్రియల్ అది భరించలేకపోయినాడు. వచ్చిన కోపాన్ని తమాయించుకోలేక ఇవాన్ కోడల్ని బలంగా కొట్టాడు. ఆ దెబ్బతో ఆమె ఒక బారంరోజులుమంచం పట్టింది పైగా ఆమె గర్భిణి.

ఈ సంఘటన అదనుగా తీసికొని ఇవాన్ కోర్టులో గ్రేబ్రియల్ మీద కేసు వేయించాడు. గ్రేబ్రియల్‌కు తప్పక శిక్ష పడుతుందని విశ్వసించాడు. అయితే న్యాయాధికారి చేసును కొట్టివేశాడు. పై కోర్టుకు అపీలుచేశాడు. తిరిగి క్రింది కోర్టును విచారించమని ఆదేశం వచ్చింది. ఈ సారి ఇవాన్ కోర్టు ఉద్యోగులను పట్టుకొని బాగించి లంచంయిచ్చి తుదకు గ్రేబ్రియల్‌కు కొరడాదెబ్బలు శిక్ష పడేలాగు సాధించాడు. గ్రేబ్రియల్‌కు 28 కొరడాదెబ్బలు శిక్ష విధించడమైనది అంటూ కోర్టువారుతీర్పు చెప్పారు. ఇవాన్ సంతోషించాడు. గ్రేబ్రియల్ ముఖం మాడిపోయింది. బయటకు వచ్చాడు. ఏమి చేస్తాడో చూద్దాము ఇవాన్ కూడా వెంటనే ఉన్నాడు. "నాకు కొరడాదెబ్బలు తప్పవు. దాని పలితంగానా నీవు మాడిపోతుంది. కాని ఇవాన్ ఎక్కడకు తప్పించుకొని పోగలడు. అతడు నా నీవు కాళ్ళుటకు ప్రయత్నిస్తే, నేను అతని యింటినే తగులబెట్టుతాను" అని గ్రేబ్రియల్ అనుకుంటుంటే ఇవాన్ విన్నాడు.

వెంటనే ఇవాన్ కోర్టులోనికి వచ్చి ఆ విషయాన్ని కోర్టువారికి నివేదించాడు. అందుకు తగిన సాక్ష్యంకూడా ఉన్నదని తీసికి అంతువేమిటి? నాయనా ఎంతపొరబాటు చేస్తున్నావురా! క్రీస్తు దేవుడు మనలో ఆజ్ఞానులకు మంచినీతిని బోధించాడురా ఎవరైనా దూషిస్తే మౌనం వహించమన్నాడు. ఒక చెంప కొట్టితే రెండోచెంప చూపమన్నాడు. అప్పుడు తప్పుచేసిన వాడు ఆత్మానుపరీక్ష చేసుకుంటాడు. పరిశాపం చెందుతాడు. పశ్చాత్తాపపడి బాధపడతాడు అదేవుడు చెప్పిన నీతి యీ రకంగావుంటే నీవు... మాట్లాడుగర్వం పనికిరాదు. నే చెప్పేది తప్పుగావున్నదా?"

ఇవాన్ మౌనంగా కూర్చుని శ్రద్ధగా విన్నాడు. ముసలాడికి దగ్గుతెరవచ్చింది. అది తగ్గిన తర్వాత తిరిగి చెప్పటం ప్రారంభించాడు. "దేవుడు అధర్మం చెప్పాడని అనుకుంటారు. నీ జీవాన్ని గురించి ఆలోచించు. ఈ తగాదా వచ్చిన తర్వాత నీకుజరిగిన విషయాలు సంహావలోకనం చేసికో-ఈ కోర్టు వ్యవహారానికి ఎంత సొమ్ము తగులబెట్టావో ఆలోచించు-ప్రయాణపు ఖర్చులు-సాక్ష్యపు ఖర్చులు-లాయర్లు ఫీజులు-గుమాస్తాలకు మామూళ్లు-హోటళ్ళ ఖర్చులు-ఒక టేమిటి-ఎన్ని రకాలుగా డబ్బు ఖర్చయింది-ఎంతక్రమం-నీ కొడుకులు పెద్దవాళ్ళు అవుతున్నారు-వాళ్లు కూడా ఈ రకంగా తయారైతే యింకేముంటుంది. సకాలంలో దున్నినపొలాలు పాడై పోయినాయి నాట్లు పడలేదు. భూమాత పండమంటే ఎట్లాపండుతుంది. -ఈ సంవత్సరం ఓట్సు ధాన్యం ఎందుకు పండలేదు? నాట్లు ఎప్పుడు వేశావు? పట్టణం నుంచి ఎప్పుడు తిరిగొచ్చావు? నీకు వచ్చిన లాభం ఏమిటి? నీ వెత్తిన పెద్ద బరువు పెట్టుకొన్నావు. ఎందుకని? నిదానంగా ఆలోచించు-నీ గర్వం, నీ కోపం యితరదారానిన్ను తీసుకొచ్చింది-సుఖ శాంతులను కోల్పోయారు. వేళకు తిండిలేదు. కంటికి నిద్దురలేదు-అనవసరంగా బాధలను కల్పించుకొని అవస్థ పడుతున్నావు - ఎందుకొచ్చిన బాధ? హాయిగా పిల్లలతో పొలంలో పనిచేసికుంటూ సుఖంగావుండు — ఎవ్వరైనా రోషంగా మాట్లాడితే శాంతంగావుండు. శాంతిమార్గమే సౌఖ్యం దేవుడు చెప్పింది కూడా అదే. అహింస, శాంతి, ధర్మం ఎప్పుడైతే అలవర్చుకుంటావో అప్పుడే నీ హృదయభారం తగ్గుతుంది. ఆలాటం పోతుంది. జీవితం ఉల్లాసంగా సాగుతుంది కోపం అనే శత్రుమని దరిజేరనీయకు బాయనా" అంటూ ముసలాడు చెబుతున్నాడు. ఇవాన్ నిశ్శబ్దంగా ఉన్నాడు.

"అబ్బాయీ, నీ ముసలి తండ్రిచెప్పే మాటలు విను. వెంటనే గవర్నమెంటు ఆఫీసుకువెళ్లు పెట్టిన కేసుకు రద్దు బద్దు కో-ఉదయాన్నే గ్రేబ్రియల్ యింటికివెళ్ళి సత్యతవడి మన యింటికి ఆహ్వానించు టీ తయారు చేయుము. ఒక వాడ్కా సీసాతెప్పించు కలహానికి స్వస్తి చెప్పుయింట్లో ఆడవాళ్ళకు పిల్లలకు మంచిగా చెప్పు" అన్నాడు ఇవాన్ తండ్రి.

ఇవాన్ ఆలోచనలోపడ్డాడు. "ముసలాడు చెప్పినదంతా నిజమే. యిప్పుడు ఏ విధంగా పరిస్థితులను అదుపులో పెట్టాలో తెలియటంలేదు. "అనుకుంటున్నాడు. ఇది గ్రహించాడు. ముసలాడు "ఇవాన్ వెంటనే వెళ్లు-ముట్టుకొన్న నిప్పును వెంటనే ఆర్పు-ఆలస్యం చేస్తే చాలా ప్రమాదం వస్తుంది. "అంటూ ఇవాన్ తండ్రి చెబుతూవుండగా ఇవాన్ భార్య, కోడలు మొదలగు వారంతా వచ్చారు, గ్రేబ్రియల్‌కు శిక్షపడిన సంగతి వాళ్ళకు తెలుసు. గ్రేబ్రియల్ కుటుంబీకులతో ఓడులో పోట్లాడే వచ్చారు. యింకా కల్పించి దూషిస్తున్నారు. ఇవాన్ దొంగతనాన్ని అన్యాయాన్ని గురించి జారు ప్రభువుకు పిటిషన్ తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సంగతులు విన్న ఇవాన్ గ్రేబ్రియల్‌తో రాజీకి మనస్కరించలేదు. మాట్లాడకుండా పొలం వెళ్లాడు. పొలం సంగతులన్నీ చూచుకున్నాడు.

పశువులకు మేతవేశాడు. అన్నీ సర్దుబాటుచేసికొని భోజనంచేసి పడుకొందామని యింటి ముఖం పట్టాడు. గ్రేబ్రియల్ సంగతి తండ్రి చెప్పిన సంగతులు మరచిపోయినాడు. ఇంటి దగ్గరకు వచ్చి గేటు తియబోతుంటే ప్రక్క వాటాలనుంచి మాటలు వినిపించాయి ఆగి ఆ మాటలు వింటున్నాడు.

"అతడు దయ్యం-అతన్ని చంపివేయాలి మరొకమార్గంలేదు" అన్న గ్రేబ్రియల్ మాటలు విన్నాడు. తర్వాత ఇంటిలోనికి వెళ్లాడు. లోపలదీపం వెలుగుతున్నది. కోడలు నూలువడుకుతున్నది. భార్య భోజనం సిద్ధంచేస్తున్నది. పెదకొడుకు చెప్పులు బాగుచేసుకుంటున్నాడు. రెండవవాడు పుస్తకం పట్టుకొని బల్లముందు కూర్చున్నాడు. ఇటి వాతావరణం అంతాశాంతగా వేడన్నది ప్రక్కయింటిపొరుగు మాత్రమే వేధిస్తున్నది.

ఇవాన్ మనస్సు ఆందోళన చెందినది. ప్రశాంతంలేదు. కోపంతో విసుక్కుంటు

(మిగతా 4వ పేజీలో)

"స్వయంకృతం"

—సి. భారతి

"అమ్మా నీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి" అంది హేమలత.

"ఏమిటమ్మా" అంది శాంతమ్మ.

"మన పద్మకి పెళ్ళి చెయ్యరామ్మా"

"ఎందుకు చెయ్యం? సంబంధాలుకలిసి రావాలిగా"

అలా అని ఎన్నాళ్ళు గడుపుతారు? పద్మకిప్పుడు ఇరవై ఆరు సంవత్సరాలు గుర్తుందా?"

"గుర్తులేకేం తల్లి. మీ నాన్నగారు ఈ విషయంతోనే బెంగపెట్టుకున్నారు. కాని మనం ఏంచెయ్యగలం. పద్మచూస్తే నలుపు. కట్నాలు యివ్వలేం. ఈ పిల్ల నెలా కడతేర్చుతామో తెలియకుండా ఉంది"

"నేనొక ఆలోచన చెప్పనా?"

"ఏమిటది" కుతూహలంగా అంది శాంతమ్మ.

"ఏమిలేదమ్మా. ఆయనేమో మళ్ళీ పెళ్ళిచేసుకుంటానంటున్నారు."

"ఎవరూ అల్లుడేనా?" నమ్మలేనట్లుగా అంది శాంతమ్మ.

"అవునమ్మా. నేను చూస్తే రోగిష్టి నాన్నయాను. కనీసం నా పిల్లల సంతతణ కూడా నేను చూసుకోగలిగిన స్థితిలో లేను. మనిషి ఆకారంలో ఉన్నానేకాని చావల్లు రవంతకూడా ఉపయోగం లేదు. ఆయన వయసూ మించిపోలేదు. ఎన్నాళ్ళని ఇబ్బంది పడగలరు చెప్పు?"

"నాయనా. భార్య రోగిష్టి అయితే మళ్ళీ చేసుకుంటారా ఎక్కడన్నా? ఇదేం విడ్డూరం?"

"విడ్డూరం ఏమి లేదమ్మా! పెళ్ళి చేసుకోకుండా బయట తిరిగి యిల్లూ వళ్ళూ గుల్ల చేసుకునేకన్నా యిది నయంకాదా!"

"ఉన్న పిల్లకే పెళ్ళిచేయకుండా ఉంటే, పెళ్ళిఅయి, నలుగురి బిడ్డలతల్లి భార్య బ్రతికుండగానే అల్లుడు మళ్ళీ పెళ్ళిచేసుకోటమా! మా బాధలు చాలక మరొక కొత్త బాధ సృష్టించాలా భగవంతుడా" అంటూ కళ్ళుతుడుచుకుంది శాంతమ్మ.

"నేను చెప్పేది పూర్తిగావినమ్మా" అంది హేమ.

"ఇంకా ఏమిటి?"

క్షణం సంశయించి "మన పద్మని అయన కిచ్చి వివాహంచేస్తే మీ సమస్య తీరుతుంది. మాకు అండగా ఉంటుంది" అంది హేమ.

తృళ్ళిపడింది శాంతమ్మ. వస్తున్న కోపాన్ని దిగమింగుకుంటూ "చూడు హేమా! పద్మకి మేము పెద్ద సంబంధాన్ని తేలేకపోవచ్చు. కాని యిలా ఎప్పుడు చేయం. యింకెప్పుడూ ఇలాంటి ప్రసక్తి తీసుకురాకు" అంటూ అక్కడ నుంచి లేచింది శాంతమ్మ.

తల్లికి కోపం వచ్చిందని గ్రహించింది హేమ. తల్లి ఒప్పుకుంటే తండ్రికూడా అడగవచ్చునుకుంది. కాని యిక తండ్రిని కూడా అడగటం అనవసరం.

భార్య ద్వారా విషయం విన్న శివకామయ్యకు హేమ యిలాఅడిగినందుకు కష్టంగానే ఉంది. హేమలత పరిస్థితికి జాలికన్నా కోపమే ఎక్కువ కలిగింది ఆ దంపతులకు. తల్లి, దండ్రి లేకుండా ఏకాంతంగా చూసి "మీ నాన్నని గురించి నీ అభిప్రాయమేమిటో చెప్పు?"

"ఆఫీసు ఉద్యోగం, ఆర్థికంగా ఇబ్బందులు లేనివాడు. నలుపయినా పొడుగ్గా బలంగా మీ యిద్దరికీ యీడూ, జోడూ నాన్నుంటుంది."

"నీవలాంటి భర్త కావాలని కోరుకుంటున్నావా నీవు"

"కోరుకుంటే ఏలా జరుగుతుందక్కా నాన్న కట్నం ఇవ్వలేరు నన్ను చూసి మోజుపడి చేసుకోవటానికి నీలాగ చేసే తల్లగా వాళ్ళుగ్గా లేరు"

"అంత విచారపడేంతకు పద్మా పోనీ నీవే పెళ్ళిచేసుకుంటావా?"

"ఛీ ఏం మాటలక్కా"

"ఇటు తిరిగి సరిగ్గా విను పద్మా రెండు సంవత్సరాల క్రితం నాకు టీకి వచ్చినట్టు మీ అందరికి తెలుసు. అప్పటి నుండి పైదరం చేయించుకుంటున్నా సంసారంచేసే స్థితిలో లేను. నా వలన నేను చేసుకోలేక పోతున్నాను. ఇంత పిల్లలు. మీ బావగారిని ఎవరు చూస్తారు? ఆయనేమో పెళ్ళిచేసుకోవాలనే నిర్ణయానికి వచ్చి నాతో చెప్పారు. నేను నీ సంగతి చెపితే ఒప్పుకున్నారు. నీవివయం కూడా చెప్పు" అంది హేమ.

"అమ్మా నాన్నా యిష్టపడతారా" అంది పద్మ.

"వాళ్ళకి ఇష్టంఉండదు. నీకు వచ్చితే వాళ్ళకి తెలియకుండా నేను పంపాట్లు చేస్తాను. ఆలోచించుకుని రేపు చెప్పు"

* రాత్రంతా ఆలోచించింది పద్మ. ఇప్పుడున్న పరిస్థితులలో ఆఫీసరు కాదు కదా సామాన్యుడినికూడా వరుడిగా తండ్రి తీసుకురాలేడు. అతి కష్టంమీద ఒక వేళ వివాహం జరిపించినా పెండ్లి అయిన మరురోజు నుండి చాలీచాలని జీతాలతో జీవితమంతా గడపాలి అనుకు అట్లాగయినా చేయడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో అదే కాక అయితే వెంటనే వెళ్ళిపోవచ్చు ఎతయినా కావ అఫీసరు. తన పరదాలకి లోటుండదు పిల్లల్ని, అక్కని కాస్త జాగ్రతగాచూస్తే అక్కకూడా తృప్తిపడుతుంది.

మరురోజే తన నిర్ణయం హేమకి చెప్పింది పద్మ. హేమ సంతోషంతో పొంగిపోతూ "పద్మా నీకేం భయపడకు.

కథానిక

అన్నిటికీ నీకు అండగానే నుంటాను"అని పద్మకి అభయం యిచ్చి బొంబాయిలో ఉన్న భర్తకి ఉత్తరం వ్రాసివేసింది హేమ.

"అమ్మా! అమ్మమ్మదగ్గరకు నేను. పద్మా పెళ్ళిచేస్తాము. అంతదూరంఎందుకు వల్దామా! మళ్ళీ ఎప్పుడు వస్తావో అమ్మమ్మని చూసివస్తాము" అంది హేమ తల్లితో.

శాంతమ్మ కాసేపు ఆలోచించింది. తన తలికి, భర్తకి ఒకరి నిర్ణయాలు ఒకరికి నచ్చవు. హేమ పద్మ పెళ్ళివిషయం అమ్మా, నాన్న అంగీకరించలేరని చెపితే తతమం అవునంటుందామెడ. అందులో మంచి, చెడూ ఇక ఆలోచించదు. ఈ సమయంలో పిల్లీద్దరినీ అక్కడికి పంపటం సబబేనా. తల్లి మాట్లాడకపోవడం గమనించి "పోనీ నే నొక్కదాన్నే వెడతానులే అమ్మా" అంది హేమ.

ఒక వేళ తమ కాదన్నదని ఆ విషయం హేమ మరచిపోతే అనవసరంగా హేమని అపార్థం చేసుకున్నట్టు అవుతుంది.

"వెళ్ళండి హేమా! సాయంత్రాని కల్లా వచ్చేసెయ్యండి" అంది శాంతమ్మ.

అక్క, బెల్లెళ్ళిద్దరూ అమ్మమ్మ దగ్గరకు వెళ్ళారు.

"అమ్మమ్మా నీవల్ల మాకో సహాయం అతని చేత పద్మ మెడలో పుస్తెకట్టించి కావాలి" అంది హేమ.

"ఏమిటమ్మా అది అమ్మమ్మ.

"నా పరిస్థితి యిలా ఉంది అయినకి పద్మ నివ్వటానికి అమ్మా, నాన్న యిష్టపడలేదు. కాని పద్మ ఒప్పుకుంది. రెండో పెళ్ళన్న మాటకాని యిందులో తప్పే ముంది అమ్మమ్మా. నాకూ సహాయం చేసినట్లు అవుతుంది. దానికి కావురం ఏర్పడుతుంది ఏమంటావ్ అమ్మమ్మా" అంది హేమ.

"నిజమే తల్లి. మీ నాన్న యిప్పట్లో దాని పెళ్ళి చేసేనా? ఏమన్నారా? నీ ఆలోచన బాగానే ఉంది."

"అందుకేఅమ్మమ్మా రెండు రోజుల్లో నేను వెళ్ళిపోతాను. ఆ తరువాతి మంచి ముహూర్తం చూసి ఉత్తరం వాస్తేఆయ జాస్తారు. ఏ గుళ్ళోనో ఆ మూడు ముళ్ళు వేయించి పాళ్ళని వెంటబెట్టుకుని నీవు కూడారా. నీవుంటే పద్మకి కూడా అత ధైర్యంగా ఉండదు."

"అలాగేనమ్మా" అంటూ అంగీకరించింది అమ్మమ్మ.

అనుకున్నట్లుగానే రెండు రోజుల్లో వెళ్ళిపోయింది హేమలత.

తమ దారిద్ర్యంతో పద్మ విసిగిపోయి హేమ ప్రలోభంలో పడిపోతుందేమోనని ఆందోళనపడిన శివకామయ్య దంపతులు కాస్త స్థిమితపడ్డారు.

"అమ్మా నాతో చదువుకున్న సుమిత్ర పెళ్ళిట. తప్పకుండా రమ్మని కబురుచేసింది. వెళ్ళవద్దా" అంది పద్మ.

"అలాగే వెళ్ళు. ఇతగా తమ్ముని కూడా తీసుకెడతావా?"

"వద్దులే అమ్మా యిక్కడేగా! రెండు మైళ్ళు. ఎంత సేపట్లో వెడతాను" అంది పద్మ.

"సరే నీ యిష్టం" అంది శాంతమ్మ.

రెండు అతల బట్టలు సంచిలో పెట్టుకుని బయల్దేరింది పద్మ.

మొదట కొంచెం విరికిగా ఉన్నా అమ్మమ్మను చూచేసరికి ధైర్యంవచ్చింది పద్మకి.

"నావ వచ్చారా అమ్మమ్మా" అంది గుమ్మంలో అడుగుపెడుతూనే.

"రాత్రివచ్చాడమ్మా" అంటూపద్మని లోపలికి తీసుకువెళ్ళింది.

దేవాలయంలో దండలు మార్చించి అతని చేత పద్మ మెడలో పుస్తెకట్టించి రెండో గంటకి తెలియకుండా ప్రభాకరం పద్మతో రైలెక్కింది అమ్మమ్మ. నవ్వుతూనే అభినందించింది హేమలత.

* * *

బాకారణం కొత్తయినా భర్తతో మీకార్లతో. అక్క, అమ్మమ్మల వాత్సల్యంతో రోజులు క్షణాల్లా గడిచిపోతున్నాయి పద్మకి

వెల రోజులు అవగానే 'యింటికి వెళ్తానని' బయలు దేరింది అమ్మమ్మ.

వెళ్ళేముందు ప్రభాకరం, హేమలత అని పిలిచి" పద్మ చిన్న పిల్ల లోకజ్ఞానం తెలియనిది. మీ అమ్మా, నాన్న దాన్ని అప్యాయతగా చూస్తారని నాకెం నమ్మకంలేదు.

వాళ్ళని కాదని వచ్చినప్పుడు వాళ్ళ నుండి ఏమాసించినా ప్రయోజనంఉండదు ఇప్పుడు దానికి ఏమీ తెలియకపోవచ్చు. కాని ముందుముందు కూడా. దాన్ని నొప్పించకుండా మీరిద్దరు జాగ్రత్తగా మసలండి. హేమ ఆరోగ్యం జాగ్రత్త. నీ ఆరోగ్యం బాగుపడి మామూలు మనిషి వయినా దాన్ని అప్యాయం చేయకు. నన్నకి తల్లి, తండ్రి బంధుమిత్రులు అన్నీ మీరే జాగ్రత్త" అంది

"అంతగా చెప్పాలా అమ్మమ్మా!పద్మ కా చెల్లెలు కాదా. దాని మేలు కా మేలు కాదా"అంది హేమ.

"పరేఅమ్మా జాగ్రత్తగా మసలుకోండి. ఇంటికెళ్ళిన తరువాత మీ అమ్మా నాన్నలతో ఎన్నిమాటలు పడాలో!" అనుకుంది అమ్మమ్మ.

అవిడ ఊహించినట్లుగానే అమ్మమ్మ రాకపని శాంతమ్మ. శివకామయ్యలు అమ్మమ్మ యింటికి వచ్చారు.

"పెద్దదానివి. నీవల్ల మేలుజరగాలే కాని యిటువంటి పనులేకా అమ్మా చేసేది" అంది శాంతమ్మ కష్టంగా.

"దానికి తల్లి తండ్రి ఉన్నారేమో సంగతన్నాగుర్తులాలేకా కీకు"అన్నారు శివకామయ్యగారు.

"వెళ్ళికెళ్ళానని బయలుదేరింది. మరురోజు సాయంత్రం గడిచినా అత్తలేదు. నీదగ్గరకొచ్చిందేమోనని మనిషిని పంపితే నువ్వు లేవన్నారు. తిరిగి వస్తుంటే అలయంలో పూజారి కనిపించి అక్కడ ని కా హాం జరిగిందని మీ అనవాళ్ళు చెప్పారు. జరగవలసిందేదో జరిగిపోయిం

(మిగతా 4వ పేజీలో)

ఆ వర్జీనియా రుచిని ఆస్వాదించండి!

వేరే ఒక హైకోర్టు సిగారెట్లు కాల్చి అందరి శ్రేష్ఠమైన వర్జీనియా పొగాకు యొక్క సంపూర్ణ కమ్మదనమును మీరే కనిపెట్టండి. కొత్త, హైకోర్టు అత్యుత్తమమైన సిగారెట్...సొగసైన కొత్త రకపు ప్యాకెట్‌లో లభించుచున్నది.

ఆ వర్జీనియా పొగాకును రుచి చూడండి!

హైకోర్టు వజీర్ సుల్తాన్ ఉత్పత్తి.

హితోపదేశం

(శివ పేటి తిరుపాయి)

న్నాడు. అందర్ని చీవాట్లు పెట్టున్నాడు గేబ్రియల్ అన్న మాటలు ఇవాన్ చెవుల్లో గింగురు మంటున్నాయి. మూడవవాడు భోజనం ముగించుకొని పొలానికి బయలుదేరాడు. అతనిని పొగ నంపుటకు ఇవాన్ వసారాలోనికి వచ్చాడు. చీకటి గాఢాంధకారంగా ఉన్నది. ఆకాశంలో మేఘాలు దట్టంగా అలుముకొనుచున్నాయి. గాలి దుమారం రేగింది. ఇవాన్ మెట్లుదిగి కొడుకును గుర్రాన్ని ఎక్కించి వెళ్లేదారా అక్కడే నిల్చున్నాడు. మిగతా కుర్రాళ్లుకూడా గుర్రాలతో బయలు దేరారు. ఒక ఇవాన్ మనో ఫలకలలో గేబ్రియల్ మాటలు పోట్లు పొడుస్తున్నాడు,

"గేబ్రియల్ తెగించాడు అన్నింటికి విద్ధ పడ్డాడు. ఏమయం కనిపెట్టి యింటికి నిప్పు ముట్టించి పోతాడు. దొంగ తప్పించుకుంటాడు" అయినా కనిపెట్టి వుంటాను. "అనుకుంటూ ఇవాన్ బిల్లింగు చుట్టూ ఛెన్సింగు చుట్టూ తిరిగాడు. వీధి లోనికి వెళ్లి ఒక మూలన నక్కాడు వరశాయించి చూస్తే, ఎన్నారో వచ్చి నట్లు పోయినట్లుగా అగుపించింది. కట్టు పెద్దవిచేసి చుస్తున్నాడు. అంతా నిశ్శబ్దంగా మున్నది. అప్పుడప్పుడు గాలికి చెట్లు ఆకులు అల్లల్లాడుతున్నాయి. అంతా అంధకార బంధురంగా ఉన్నది. ఇవాన్ చీకట్లో చూస్తూనే ఉన్నాడు. మనిషి సంచారం ఏమి గోచరించుటలేదు అయినా ఎందుకైనా మంచిదని చుట్టూచూస్తూ బయలు దేరాడు. అడుగులో అడుగు వేసికుంటూ ఇవాన్ పిల్లివడక నడుస్తున్నాడు. ఏదో వెల్తురు కన్పించటం మాయమై పోవటం అడుగుల శబ్దం వినిపించుచున్నది ఇవాన్‌కు గుండె దడదడ కొట్టుకుంటున్నది. వెత్తిన టోపీ పెట్టుకొని ఒక మనిషి వాంగి చేతిలో గడ్డి పరకలకు నిప్పు అంటించటం ఇవాన్ చూచాడు. వరా అన్నీ దిగట్టుకొని గుండెధైర్యం చేసి కొని శాళ్లు తడబడుతూ ఇవాన్ దగ్గరకు వెళ్లాడు. దొంగ చిక్కుకాడు-తప్పించుకోలేడు. పట్టుకుంటాను.' అని అలోచించాడు. ఇవాన్.

ఇవాన్ ఆ మనిషి దావులోనికి వచ్చాడు. హఠాత్తుగా పెద్ద వెల్తురు కన్పించింది. పెద్ద మంటలు రేగుచున్నది ఇల్లు అంటుకున్నది. కప్పు తగులబడు చున్నది. ఆ కాంతిలో గే బ్రి య ల్ స్పష్టంగా కనపించుచున్నాడు. పట్టు కుంటామని ఇవాన్ అమాంతంగా గేబ్రియల్ మీదకు దూకాడు. ఒక గేబ్రియల్ ఇవాన్ అడుగుల శబ్దం విని క్షణంలో తప్పించుకొన్నాడు

తప్పించుకోలేవు "అంటూ ఇవాన్ కెటరపడ్డాడు. గేబ్రియల్ చొక్కా చిక్కింది. అది చినిగిపోయింది. ఆహాడా విడిలో ఇవాన్ క్రిందపడ్డాడు. తిరిగిలేచి తమాయించుకొని దొంగ పట్టుకోండి" అంటూ పెద్దగా రంకెలు వేసాడు ఇవాన్. ఈలోగా గేబ్రియల్ యింటి గేటుదగ్గరకు చేరాడు. ఇవాన్ పట్టుకొనుటకు ప్రయత్నించుతుంటే పెద్ద రాతితో కొట్టినట్టుగా ఇవాన్ చెవుకు తగిలింది. ఇవాన్ దిమ్మరపోయినాడు. గేటుదగ్గరగా నున్న కొయ్యమొద్దును తీసికొని బలంగా గేబ్రియల్ కొట్టాడు.

ఇవాన్ తూలిపోయినాడు. కంటి ముందు నిప్పురవ్వలు కనపడి మాయ మైనాయి అంతా చీకటిగా ఉన్నది. ఇవాన్‌కు తలిని పట్టి చూచేటప్పటికి గే బ్రి య ల్ అక్కడలేడు. పరికించి చూచాడు. తన మె డ్డు తగులబడు తున్నది. యింటి వైపుకు మంటలు పోతున్నాయి. మొదట అంటుకొన్నది యిల్లువాడు. ప్రక్కన ఉన్న పెద్దు అంతా కూలిపోతున్నది "ఇ దం కా ఏమిటి?" చేతులు పైకెత్తి కొండలు చదుచుకుంటూ అయోమయంలో పడి పోయినాడు. ఇవాన్ పెద్దగా అరవాలని ప్రయత్నించాడు కాని గొంతు పెగ ల్లేదు. పరుగెత్తాలనుకున్నాడు. కాని కాళ్లు ముందుకు సాగలేదు. నింపాదిగా నడుచుటకు ప్రయత్నించాడు. కాని శరీరం తిరుగుచున్నది అయినా తిరిం కాకా నిలబడ్డాడు. తిరిగి నడక మొదలిం డు. అప్పటికి మెడ్డు తగులబడు యింటికి ఒక మూల అంటుకున్నది. లోపలనుంచి అగ్నిజ్వాలలు వస్తున్నాయి యిక ముందుకు పోవుటకు కూడా అవ కాశము లేదు. ఇనం గుంపులు గుంపు లుగా కేరాడు చుట్టుప్రక్క ఉన్నవాళ్లు సామాను సర్దుకొని బయట పెట్టుకుంటు న్నారు. పశువుల కాటు పిట్టి బయటకు తోలుతున్నారు. గాలి బాలుగానున్నది. గేబ్రియల్ యిల్లు కూడా అంటు కొన్నది దాంతో గ్రామంలో సగం యిళ్లు తగులబడి పోయినాయి

ఇవాన్ యిల్లు పూర్తిగా కాలి పోయింది. అతడు మీద కవాన్ తండ్రి ముసలాడిని మాత్రం కాపాడ గలిగా డు. తా కుటుంబ సభ్యులంతా కట్టు వస్త్రాలతో బయటపడ్డారు. పొలం తోటకుపోయిన కుర్రాళ్లు తిరిగి వచ్చారు. సామాన్లు అంతా పూర్తిగా తగులబడి పోయినాయి గేబ్రియల్ యిల్లుకు కాలిపోయింది సకుటుంబ సమేతంగా ఇవాన్ కాలిపోయి నాడని అంతా అనుకున్నారు. ఇవాన్ దిమ్మరపోయినాడు. గేటుదగ్గరగా నున్న కొయ్యమొద్దును తీసికొని బలంగా గేబ్రియల్ కొట్టాడు.

ఇవాన్ తూలిపోయినాడు. కంటి ముందు నిప్పురవ్వలు కనపడి మాయ మైనాయి అంతా చీకటిగా ఉన్నది. ఇవాన్‌కు తలిని పట్టి చూచేటప్పటికి గే బ్రి య ల్ అక్కడలేడు. పరికించి చూచాడు. తన మె డ్డు తగులబడు తున్నది. యింటి వైపుకు మంటలు పోతున్నాయి. మొదట అంటుకొన్నది యిల్లువాడు. ప్రక్కన ఉన్న పెద్దు అంతా కూలిపోతున్నది "ఇ దం కా ఏమిటి?" చేతులు పైకెత్తి కొండలు చదుచుకుంటూ అయోమయంలో పడి పోయినాడు. ఇవాన్ పెద్దగా అరవాలని ప్రయత్నించాడు కాని గొంతు పెగ ల్లేదు. పరుగెత్తాలనుకున్నాడు. కాని కాళ్లు ముందుకు సాగలేదు. నింపాదిగా నడుచుటకు ప్రయత్నించాడు. కాని శరీరం తిరుగుచున్నది అయినా తిరిం కాకా నిలబడ్డాడు. తిరిగి నడక మొదలిం డు. అప్పటికి మెడ్డు తగులబడు యింటికి ఒక మూల అంటుకున్నది. లోపలనుంచి అగ్నిజ్వాలలు వస్తున్నాయి యిక ముందుకు పోవుటకు కూడా అవ కాశము లేదు. ఇనం గుంపులు గుంపు లుగా కేరాడు చుట్టుప్రక్క ఉన్నవాళ్లు సామాను సర్దుకొని బయట పెట్టుకుంటు న్నారు. పశువుల కాటు పిట్టి బయటకు తోలుతున్నారు. గాలి బాలుగానున్నది. గేబ్రియల్ యిల్లు కూడా అంటు కొన్నది దాంతో గ్రామంలో సగం యిళ్లు తగులబడి పోయినాయి

"వామాకు సీరియస్‌గా ఉందిట!"

ఉలిక్కిపడింది ప్రతిమ! చదువు తూన్న పుస్తకం మూసేసి ఈజీచెయిర్ లోంచి లేస్తూ "ఏమిటన్నయ్యా నీవ చేది ?" అంది ఆదుర్దాతో.

"అవును ప్రతిమా! ఇందాక నేను ఆఫీసులో ఉండగానే ఉత్తరంవచ్చింది. ఇదిగో చదువుతో" అంటూ నీలంరంగు కవరు ప్రతిమ చేతికిచ్చి వెళ్ళాడు కృష్ణ కాంత్.

ప్రతిమ ఉత్తరాన్ని ఆద్యంతమూ చదివింది. ఉత్తరంలోని అతకాల్ని అస్పష్టంచేశాయి ప్రతిమ అశ్రుబిందు వులు.

వెళ్ళి కిటికి దగ్గర నించుంది. మనసులో ఏదో తెలియనిబాధ. హృదయంలో విషాదం! గతం పిలిచినట్టయింది. వెనక్కుతిరిగి చూసింది.

* * *

"ఇదిగో ప్రతిమా! ఎవర్ని తీసుకు వచ్చానో తెలుసా!"

"నీవు చెప్పుదే ఎలా తెలుస్తుంద న్నయ్యా!" ఎదురుగా అద్దంగా టకప్ చేసుకుని నిలబడ్డ యువకుణ్ణి చూస్తూ అంది ప్రతిమ.

"వీడు నా మిత్రుడు. ఆశ్చర్య పోతున్నావా యేమిటి! కాలేజి రోజుల్లో పుడు లే. అతను పేరు వాసుదేవరావు కలం పేరు కాలత్రి" అంటే నీ అభిమాన రచయితన్నమాట. తెలిసిందా పోతే ఇహ చెప్పాల్సింది వీడు ఉద్యోగ రీత్యా ఇక్కడికి ట్రాన్స్‌ఫరయివచ్చాడు అంతే! వీడి గురించి చెప్పాల్సింది."

"ఈవిడ మా చెల్లాయి పి.యు.సి. చదువుతోంది. కథలూ, నవలలూ, తెగ చదువుతూంది" నీ కథలంటే కూడా భలే యింటరెస్టులె దానికి" అని ముగించాడు కృష్ణ కాంత్.

ప్రతిమ అతి వినయంగా నమస్కరం చేసింది.

వాసు కూడా చిరునవ్వుతో ప్రతిమకు నమస్కారం చేశాడు.

"కూర్చోరా ఇప్పుడే వస్తా టాయ్ లెట్ అయి" లోపలికి వెళ్ళిపోయాడు కృష్ణ కాంత్.

"కూర్చోండి" అంటూ లోపలికి వెళ్ళి రేడియో ట్యూన్ చేసి, నాలుగయిదు పత్రికలు తెచ్చి వాసు ఒళ్లో కిదురుగా పెట్టింది ప్రతిమ. తనూ ఓ ప్రక్క కుర్చీలో కూర్చుంటూ.

"అయితే "కాలత్రి" కలం పేరుతో కథలు వ్రాసేవారు మీరేనన్నమాట" అంది ప్రతిమ.

పత్రిక తిరిగేస్తున్న వాసు తలెత్తి ప్రతిమ వదనంలోకి చూస్తూ "అవునండి"

ఆర్. విశ్వం

అన్నాడు.

"చాలా బాగా రాస్తారు! ఈమధ్యే మొన్న ఏదో పత్రికలో మీ కథ చదివాను. బావుంది కాని అందులో రాధ పాత్రకు అన్యాయం చేశారనిపిస్తుంది నాకు" అంది ప్రతిమ

"ఎలా ?" అన్నాడు వాసు.

అందులో రాధ చిన్నప్పటినుండి డాక్టర్ కావాలని అనుకుంటుంది తను గొప్ప డాక్టరయి తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితంచేయాలని తనలోని ఆశలతను నిరుపోసి ఎంతో శ్రద్ధతో పెంచుతూ ఉంటుంది. కాని రాధ తల్లి దండ్రుల భావాలు అందుకు పూర్తిగా భిన్నంగాఉంచి చివరకు వచ్చేసరికి ఆ అమ్మాయి ఎస్. ఎస్. ఎల్. సి. పాసవకుండా నేవరిస్థితుల ద్వారా ఆ అమ్మాయి ఆశలతను మొదటికేకూల్చి వేయడ తో నేను చాలా ఫీలయ్యాను." అంది ప్రతిమ.

"రోజు రోజుకూ బ్రతకడమే కష్టమై పోతున్న ఈ రోజుల్లో ప్రతి తల్లిదండ్రికి ఆడపిల్ల ఒక పెద్ద సమస్యగా తయారయింది. ఆ సమస్యను ఎలా పరిష్కరిం చాలో ఆ అమ్మాయి పుట్టినప్పటి నుండియే ఆలోచించడం ప్రారంభిస్తారు. ఆ సమస్య పరిష్కారమయే వరకు వాళ్లు నిద్రపోరు. చివరకు అదృష్టం బాగుండి వారి ప్రయత్నం సఫలీకృతమై ఎలాంటి సమయాలోనైనా ఆ అమ్మాయి మూడు ముళ్లు పడితే. ఆ అమ్మాయి కూడా జీవిత లక్ష్యమంటూ ఒకటి పర్యరిచామని ఎంతో సంతృప్తి చెందుతారు. అది వారి తప్పుకాదు వారి విధ్యుక్త ధర్మం. దాన్ని వారు నెరవేర్చారు"అంటూముగించాడువాసు

"మీరన్నది నిజమేకాని, ఆ అమ్మాయికి కూడా జీవితంలో కొన్ని ఆశలూ ఆశయాలూ అంటూ ఉండడం సహజం. ఆ ఆశయాల మెట్ల మీదుగా వయసునించే ఆమె జీవితం గమ్యంచేరకమునుపే జారి పడితే ఆమె పరిస్థితి ఎంత భయంకరంగా ఉంటుందో ఆలోచించారా !"

వాసులో తెరుకుదనం పోయిమరింత ఉత్సాహంవచ్చింది. "అందుకే ప్రతివ్యక్తి తనఆశయాలమెట్లునిర్మించుకు నేముందు వాటి ద్వారా తను గమ్యం చేరుకుంటాడా లేదా అనేది ఆలోచించడం ఎంతైనా అవసరం. ఆశలు సఫలమయ్యే అవకాశమే లేకపోయినపుడు వాటిని పెంచుకోటం అవివేకం" అన్నాడు వాసు

"ఏమిట్రోయ్! అప్పుడేమా చెల్లాయి నువ్వూ అంతగా డిస్కస్ చేస్తున్నారేం కొంపదీసి ఏ డిబేటింగ్ లో నయి వాపాల్గొనడం లేదు కదా యిద్దరూ" ఈజీ చెయిర్ లో కూర్చొని బూట్లు తొడుక్కుంటూ అన్నాడు కృష్ణ కాంత్.

"అబ్బే అలాంటిదేం లేదు కృష్ణా! మీ చెల్లాయి మొన్నేదో పత్రికలో నా కథ చదివిందట. ఆ కథను గూర్చి తన అభిప్రాయాన్ని తెలుపుకుంటున్నది" అన్నాడు వాసు.

"అలాగా పద వెడదాం" అంటూ లేచాడు కృష్ణ కాంత్.

ఇద్దరూ కిబ్బుకు వెళ్ళిపోయారు.

"మీ చెల్లాయి భలే విచిత్రమయిన మన స్తత్వం గలదే" దారిలో అన్నాడు వాసు.

"ఎందుకు వాసూ?" అన్నాడు కృష్ణ కాంత్.

లేకపోతే యేమిటోయ్! మొదటి రోజునే ఇంతగా చొరవ తీసుకుని మాట్లాడే అమ్మాయిలను చూడలేదు నేనింతవరకు. ఏ విరామయిన సంకోచం లేకుండా నిష్కల్మషంగా మాట్లాడుతూ ఉంటే నేనే ఆశ్చర్యపోయాను మొదట అన్నాడు వాసు.

"అవును వాసూ, మా ప్రతిమ స్వభావమే అంత అది అందరితోనూ అలాగే ఉంటుంది" అన్నాడు కృష్ణ కాంత్.

* * *

"ప్రతిమా ! ఇలారా ! " పిలిచింది అన్నపూర్ణమ్మ.

"ఇదిగో వస్తున్నానమ్మా" వడో చదువుకునేదల్లా, తల్లి కెదురుగావచ్చి నుంచుంది

"గదిలోకెళ్ళి త్వరగా ముస్తాబుకా! అక్కడ వాళ్ళొచ్చి కూర్చున్నారు." అజ్ఞాపించింది అన్నపూర్ణమ్మ.

ప్రతిమ మౌన వదనమై గదిలో కెళ్ళింది. అయిదు నిమిషాల్లో అందంగా అలంకరించుకొని వచ్చింది.

అన్నపూర్ణమ్మ ప్రతిమాదేవిని తీసి కెళ్ళి హాల్లో వెళ్ళి చూపులవారిముందు కూర్చుండబెట్టింది.

"మీ పేరేమిటి?" అతడు ప్రశ్నించాడు.

"ప్రతిమ" తలవంచుకునే వరళ స్వరంలో అంది.

"ఏం చదువుతున్నారు?"

"పి. యు. సి "

"మీకు పాటలు వచ్చా?"

ఈసారి ప్రతిమ కాస్త సిగ్గు పడింది.

"కావు." ఎంతో బిడియంతో అంది.

ఆ తరువాత ఇంకా ఏవేవో అడిగాడు "మేము వెళ్ళేతర్వాత ఉత్తరం రాస్తాంలెండి" అంటూ పిల్లవాడి తండ్రి లేచి నుంచున్నాడు.

"అట్లాగే" అన్నారు ప్రభాకరావు గారు.

ప్రతిమ వేయి దేవుళ్ళకు మొక్కుకుంది. ఏలాగైనా ఈ సంబంధం కుదరకుండా పోవాలని.

అనుకున్నదే అయింది. అమ్మాయి మాకు నచ్చలేదన్న ఉత్తరం చూడగానే ప్రతిమ హృదయం సంతోషశిఖరాలపై మయూర నాట్యమే చేసింది.

* * *

"నేను వివాహంచేసుకోదలచుకోలేదు అంది ప్రతిమ వాసు ప్రశ్నకు సమాధానమిస్తూ.

"ఏం ఎందుకండీ?" అన్నాడువాసు.

"ఏమో మీ కథలో వలెనే వాళ్ళూడా చిన్నప్పటి నుండి డాక్టర్ కావాలని ఆశ. అందుకే ఎన్ని సంబంధాలొచ్చినా ప్రతిసారి వేయి దేవుళ్ళకు మొక్కుకుంటున్నాను. కుదరకుండా పోవాలని".

"అలా అయితే మీ ఆశయం నెరవేరే అవకాశం ఉన్నదా మరి?" అన్నాడు వాసు.

"చెప్పలేవు! మా అమ్మా నాన్నలకు ముఖ్యంగా మా నాన్నగారికి పార్శ్వమయినంత త్వరలో చేసొక యింటి దాన్ని కావాలని ఉంది. ఇక్కడైన అభగవంతుడి దయ".

"నేనూ ఒకప్పుడు మీలాగే బాగా చదివి గొప్ప ఇంజనీరు అయి దేశానికి కొంతవరకయినా ఉపయోగపడాలని అనుకున్నాను. కాని నేనొక ఇంజనీరు అయే అవకాశం నాకు లేదని తెలిసిన రోజు నే నా ఆశలను పెంచుకోవడం మానుకున్నాను. అందుకని మీరుకూడా అట్లే ఆశలు పెంచుకోకండి. హాయిగా వివాహం చేసుకొని జీవితాన్ని మూడుపూవులు ఆరు కాయలుగా చేసుకోండి ! ఇదే నా సలహా" అని ముగించాడు వాసు.

వివాహం చేసుకోడం అంటే స్త్రీ తన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కోల్పోయి. పురుషుడికి బందీఅయి. పిల్లలు కనే యంత్రంగా తయారవడం అన్నమాట. అదేంకాకు నచ్చదు. నా జీవితానికి స్వేచ్ఛకావాలి ! నేనువ అరంలో బందీఅవ బడ్డ పక్షిలా అవకూడదు ఇదే నేను జీవితంలో ఆశించింది." అంది ప్రతిమ

* * *

"మా చెల్లాయి ఏమంటుందిరా !" అన్నాడు కృష్ణ కాంత్ గార్డెనులో ఒక మూల పచ్చని గడ్డిమీద కూర్చుంటూ

"మీ చెల్లాయి! ఉన్నత భావాలు! ఆదర్శమైన ఆలోచనలు తనూ ఒక డాక్టరయి తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని ఆమె ఆశయం. కాని అది పెళ్ళి పేరుతో కూలిపోతుందనే నమ్మకంమాత్రం నాకు కల్గడం లేదు." అన్నాడు వాసు.

"అవును వాసూ దానికి చిన్నప్పటి నుండి అదే అభిలాష. ఇంట్లో మాఅమ్మ ఎప్పుడేనా ఉబ్బుసేసి డాక్టరు గురించి వెక్కవలసివస్తే అప్పుడు మా ప్రతిమ అమ్మా నేను కూడా బాగా చదువుకుని గొప్పడాక్టరయి నప్పుడు కలా మరో డాక్టర్లు పెన అధారపడవలసిన అవసరం ఉండదులే అనేది కాని మా వాన్న గారికిమాత్రం దాన్ని ఎంత త్వరగా ఒక యింటిదాన్ని చేస్తే అంత బాగుంటుందని ఉంది అది నాతో ఎప్పుడూ అంటూ వుంటుంది. "అన్నయ్యా! నన్ను డాక్టరీ చదివించవా" అని. కాని నేనేం చేయను. నాన్నగారు ముందే ముక్కోపి ఇంట్లో తన మాట తప్పితే మరొకరి మాటసాగ కూడదనే తత్వం అయినది. నువ్వే చెప్పు వాసూ, ఇలాంటి పరిస్థితుల్లో నేను మాత్రం ఏం చేయగలను." అన్నాడు కృష్ణ కాంత్.

"పోనీ లేరా! మీ చెల్లాయి అదృష్టంలో ఎలా ఉంటే అలానే జరగనీ! దాని గురించి అనవసరంగా బాధపడడం బాగుండదు." అనవయిస్తూ అన్నాడు వాసు.

"వా అభిప్రాయం కూడా అలాగే మార్చుకున్నాను"అన్నాడు కృష్ణ కాంత్

కొన్నిరోజులు యాంత్రికంగా గడిచి పోయాయి. వాసు, ప్రతిమకు మరింత సన్నిహితుడయ్యాడు. ప్రతిమ కూడా వాసూతో మనసువిప్పి మాట్లాడేది. వారిద్దరిమధ్యా అనుకోకుండా అల్లుకు పోయిన అనురాగలతను విడదీయం వారికి అసాధ్యమయిపోయింది. ఇద్దరూ కలుసుకొని మాటాడుకొని రోజటూ లేకపోయింది. ప్రతిమలో ఎంతో పరివర్తన వచ్చిందని ఊహించాడు వాసు

ఒకరోజు వాసు వచ్చేటప్పటికి కృష్ణ కాంత్ యింట్లోలేడు. ప్రతిమ "రా వాసూ ! కూర్చో !" అంటూ సాదరంగా ఆహ్వానించి కుర్చీ వేసింది.

వాసు కూడా వాసు కెదురుగా కూర్చుంది.

"ప్రతిమా ! ఎన్నాళ్ళనుండో నిన్నొక విషయం అడగాలని అనుకుంటున్నా ! అడగనా?" అన్నాడు వాసు.

"తప్పకుండా అడుగు వాసూ. నా ముందర అశ్చర్యంతరం దేనికి?" అంది ప్రతిమ.

"నిన్ను ప్రేమించాను. వివాహం చేసుకోదలచుకున్నాను" ఒక్కసారి అనేశాడు వాసు.

అదిరిపోయింది ప్రతిమ! క్షణకాలం ప్రతిమే అయిపోయింది. "వాసూ, నాకు జీవితంలో వివాహం చేసుకోవాలని లేదు. నీలో ఆశలు రేకెత్తించడానికి దోహదం యిస్తే అందుకు నన్ను క్షమించు! దయచేసి నువ్వు నన్ను మరచిపో, అదే నీ అభివృద్ధికి. ఆత్మ శాంతికి తోడ్పడుతూంది" ఒక్క క్షణం అక్కడ నిలబడలేక వెంటనే తనగదిలోకి వెళ్ళి మంచం పైన కుప్పగా కూలిపోయింది తను వాసుకిచ్చిన సమాధానికి కుమిలిపోతూ- అంతే అతరువాత వాసు కనిపించలేదు ప్రతిమకు—

దేన్నీ లక్ష్యంచేయని కాలం వేగంగా ముందుకు పరుగిడుతూ నేఉంది.

చివరకు ప్రతిమ గమ్యాన్ని చేరుకోలేక పోయింది. తనలక్ష్యాన్ని సాధించ లేకపోయింది. పరిస్థితులకు బానిసయి పోయి ఒక అడ్వొకేట్‌తో వివాహం జరిగిపోవడం. ఆరు నెలలు తిరగక ముందే ఆ అడ్వొకేటు హఠాత్తుగాగుండె ఆగి మరణించడం ప్రతిమ జీవితంలో ఒక తుఫానులా జరిగిపోయింది.

* * *

పనికట్టుండి అడుగుల నువ్వడి వినపడ గానే ప్రతిమ గతంలోంచి తేరుకొని "అన్నయ్యా!" అంటూ ఒక్కపరుగున వెళ్ళి కృష్ణ కాంత్ వక్షస్థలంపై వాలి వెక్కి వెక్కి ఏడ్వసాగింది

"నీ బాధ నాకు తెలుసమ్మా! జీవితంలో నీ వొక తప్పు చేశావు. ఆనాడు అది నీకు తప్పుగా తోచలేదు. అదొక లక్ష్యంగా భావించావు కాని అదే నాకు జీవితాన్ని తల్లక్రిందులు చేస్తుందని మాత్రం ఆలోచించలేకపోయావు! ఆ రోజు నువ్వు వాసు కోరికను కాదన లేకపోతే ఈ రోజు వాడికి నిన్ను పరిస్థితి ఏర్పడేది కాదు. ఇప్పుడు సమయం మించి పోయింది." అన్నాడు కృష్ణ కాంత్.

"లేదన్నయ్యా, సమయం మించిపోలేదు, నన్ను ఒక్కసారి కాశు దగ్గ కూలిపోయింది ప్రతిమ.

బల్గేరియన్ కథ

లాయర్

జ్ఞలాకోర్టు సమావేశమయింది.

గారెవ్నిక్ గ్రామంలో జరిగిన ఒక గుర్రపు హత్యకేసు విచారణ ఉరుగు తూంది మైటర్ మేరినిక్ అన్న గ్రామ స్తుడు తన పొరుగువారు పీటర్ పేరినిన్ గుర్రాన్ని చంపాడని నిందమోపారు.

విపరీతంగా ఎండు కాస్తూంది విరిలో. కోర్టులో ఎక్కడచూచినా వెడిగా కళ్ళు చెదిరే వెలుగుతో నిండివుంది. కోర్టు లోపల ఇద్దరుముగ్గురుసాక్షులుతప్ప వేరే ఎవరూలేరు వాళ్ళు పోరు తెరచుకుని లొమ్మలాగున కదలకుండా కూర్చుని వున్నారు.

ముద్దాయితరపు లాయరు పొట్టిగా లావుగా పెద్ద బొజ్జతో బట్టతలతో మురికి గుడ్డలతోవున్నాడు. నిల్చుని వాదిస్తున్నాడు. కోర్టు అధ్యక్షుడిపైపు చూచి మాట్లాడుతున్నాడు మధ్యమధ్య ముద్దాయిపైపు వేలుచూపిస్తున్నాడు. కేవలం తన అరుపులతో అందరినీ పాడలగొట్టి ఒప్పించేయాలని అతడి కాపాత్ర యం అయితే పాపం అతడిగొంతు అరిగి పోయిన గ్రామఫోన్ రికార్డులా బీరగా వుంది అరుస్తూ, కేకలేస్తూ గర్జిస్తూ. వైకప్పువైపుచూస్తూ. మాటమాటికి రొమ్ము విరుచుకుంటూ, చేతులు కదిలిస్తూ వాదన సాగిస్తూవాడతడు కాని జడ్జీలుమాత్రం నిశ్శబ్దంగా రాతి విగ్రహాల్లా ఆదేమి వినపడనట్లు కూచుని వున్నారు వారి మొహాలు చూస్తే ఏమీ అర్థంకనకంగా లేదు.

అధ్యక్షుడు ఏదో ధ్యానంలో వున్నాడు. ఒకజడ్జి గుర్రాల బొమ్మలు గీస్తున్నాడు. మరొకాయన సంగీతరసం కుడవడంచేత ఏదో చరణం రామకుంటున్నాడు.

అసలు ముద్దాయి-మైటర్ మేరినిన్ పొట్టిగా బెల్లటి జుత్తుతో చొక్కావేసుకుని చేతిలో టోపీ నిపట్టుకుని- లాయర్ గారి అరుపులేమీ అర్థంకాక నిల్చుని—ఎదుట వున్న కిటికీ గాజు తలుపు దగ్గర జయ్‌మని రోడ చేస్తున్న నీలపు రెక్కల పురుగును చూస్తూ నిల్చుని వున్నాడు.

ఒకపారి మధ్యలో అతడి లాయర్ కాస్సేపు ఆగినప్పుడు- పక్కకు తిరిగి గోళ్లు శుభ్రం చేసుకుంటున్న కోర్టు బంట్రోతుని పిలిచి-"ఓయ్! పావం అ పురుగు అలిసిపోయింది. దాన్ని బయటికి పోనీయవోయ్" అన్నాడు గట్టిగా.

జడ్జిలందరూ నవ్వుతూపానుభూతితో అతడి వైపు చూశారు. కాని అధ్యక్షుడు గంట మోగించాడు.

"మైటర్ మేరెనిక్? అసలే మవ్వు ముద్దాయి. కాస్త ఇది కోర్టు అని గుర్తించుకో. మర్యాదతో ప్రవర్తించు.

"ఆహా! అది బయటికి వెళ్లిపోయింది ....." అన్నాడు మైటర్ కిటికీని చూపిస్తూ.

జడ్జీలు మళ్ళీ నవ్వారు. లాయర్ తన"క్లయింట్"వైపు కొరకొర చూచి. ఇటు తిరిగి జడ్జీల వైపు చూచి చిరునవ్వుతో చెప్పసాగాడు.

"అవును, యువరానర్! అసలు పరిస్థితులు ఏమిటి అన్నవి చూడాలి. ఆ క్షణం ఎటువంటిది. అప్పటి మనస్థితి ఎట్లాంటిది అని చూడాలి గ్రామంలో ఒక రాత్రి చీకటి కటిక చీకటిగా- అమవస నిశిగా వుంది. ఎంత చీకటి అంటే మీ చేయే మీకుకనపడదు

అటువంటి చీకటిలో అర్ధరాత్రి వా క్లయింట్ పడుకుని వున్నాడు. తన పొలంలో అప్పుడే కోయబడిన బంగారంవంటి గోధుమపంట పక్కగా పడుకునివున్నాడు. చెమటోడ్చి శ్రమించిన తనపలసాయం రక్షించుకోవడానికి అతన క్కడకు అర్ధరాత్రి పడుకున్నాడు పొలంలోని పనులలో అలసిపోలేక పడుకొని వున్నాడు. అన్నీ మరిచి- ఆఖరికి తన భార్యను, పిల్లలనుకూడ మరచి అదమరచి నిద్రపోతున్నాడు. అట్లాటప్పుడు యువరానర్ అతడికి ఏమికనపడింది?— అని వర్ణించడానికి పదాలులేవు. గబుక్కున మెలకువవచ్చి వా క్లయింట్ చూస్తే యువరానర్ ; అతని ప్రాణాలకు ముప్పు అతడి గొంతు మీద— కత్తి-నిప్పుల నాలుకలతో నిలుచొని వుదిభయంతోవణికిపోయినవాక్లయింట్ కావె అక్కడవున్నదికూడ తెలియక- అపగం నిద్రలోనే పక్కనున్న తుపాకి తీసుకొని ధామ్మని పేల్చాడు ఆ రాత్రిని ఆ దెయ్యం క్రింద పడింది లేచింది. కంటె దాటి అవతలవున్న గడ్డమోపువద్ద పడి ప్రాణాలు వదిలింది. కనుక యువరానర్ ఆ దెయ్యం దెయ్యంకాక గుర్రంఅయితే వాక్లయింట్ పీటర్ పేరినిక్ దోషం ఏముంది-అందులో? గుర్రమా, హుంయాలై లేవాల విలువ చేయని ఎముకల పోగు అది-గనుక ఆలోచించండి యువరానర్ ! రెండు వాలువాల్నాయి. ఆలోచించదగిన కేసు - ఒకటి దేవుడి శాసనం-ప్రతిక్షణమూ మన ప్రాణాన్ని కాపాడుకోవాలని భగవంతుడి ఆశయం మరొకటి మనిషి-మనిషి చేసిందే-పేరమూకెరము కాని ది-అన్న వ్యత్యాసంతో విచక్షణతో-అన్ని పనులు మా పరిశీలించడం..." కనుక ఈ రెండు ధర్మాలను అనుసరించి పరిశీలించి చెప్పండి-వాక్లయింట్ దోషి అవునా, కాదా అని. అని లాయర్ తన వాదన ముగించి విజయగర్వంతో చూచి, తనమదుటి మీద చెమట తుడుచుకుని-క్లయింట్ వేపు చూచి నవ్వాడు, కూర్చున్నాడు.

జడ్జీలు ఒకరితో ఒకరు సంప్రతింపులు జరిపారు. అధ్యక్షుడు గంట మోగించి పిలిశాడు.

"ముద్దాయి మైటర్ మేరినిన్!"

"అయ్యా" అని పోజరు పలికాడు ముద్దాయి.

"నువ్వు ఏం చెబుతావు?"

"ఎవరు నేనా?"

"ఆ"నువ్వే నేను అడిగేది నిన్నేగా

"అట్లాగే జరిగిందండీ"

"ఎట్లా జరిగింది? వివరంగా చెప్పు"

మైటర్ మేరినిన్ పెద్ద గొంతుతో చెప్పసాగాడు"ఆ గుర్రముండి మాళారూ పీటికి మాటికి వా పొలంలోకి వస్తుండేది. మొక్కలను తొక్కుతుండేది. ఒకరాదు నేను పీటర్ తోచెప్పా - "ఇదిగో అబ్బాయ్ - నీ గుర్రాన్ని జాగ్రత్తగా కట్టివుంచు లేకపోతే తోడేళ్ళు తినేస్తాయి" అని చెప్పాను- చాలసార్లు చెప్పాను. అయితేనేం ఆ గుర్రం వస్తూ నేవుండేది. నా తోటనంతా తొక్కి పాడుచేస్తూనేవుండేది. చీకటయితే చాలు కంచె దాటుతుండేది. మిగతావి ఏమయినా నేసేమిపట్టించుకో లేదు గాని దొరా! ఆ గుమ్మడి పాదు మీది కాయుంది చూశారు అది నా ప్రాణం వంటిది. ఈ జన్నలో చూచి వుండరు దాన్ని పాషనం చేసిందండి నిలువున నన్ను నరికినా - అంత బాధ వుండదమ కోండి-" అది రాత్రసిగుర్రమా - ఉండు నీపన్జెబుతా" అనుకున్నా. తుపాకి తీసుకొని సిద్ధంగా కూచున్నా నులే-అర్ధరాత్రి వేళ ఇక పడుకుందామని అనుకుంటుండగా కంచెదూకి వచ్చిందండి - నాపామిరంగా-"

"అప్పుడేమిజరిగింది?"అన్నాడు అధ్యక్షుడు.

"ఏముంది? తుపాకి గురెట్టాను-పేల్చి పారేశాను."

"తర్వాత?"

"తర్వాత. నేను మాఆవిడకలసి ఆ శవాన్ని దాచేద్దామని పూరిచివరకు లాక్కెళ్ళి గొయ్యి తవ్వి పాతిపెట్టేశామండి—అయితే."

ఈ కథ వింటున్న లాయర్‌కు ఒళ్ళు మండేది. అతడా మైటర్‌కు సైగ చేద్దామని చూశాడుకాని మైటర్ కటు చూస్తేగా? అతడి దృష్టి అంతా అధ్యక్షుడిమీదే వుంటె!

'మరి ఆ గుర్రం ధర ఎంత వుంటుందటావు?" అని అడిగాడు అధ్యక్షుడు.

"దాని ధర ఎంతోగానండి—అది చాల మేలుజాతిదండి—అని మాత్రం నాకు తెలుసు "

పీఠిలో కాగితాల్ని కిటికీ మీద పారేసి లేచాడు లాయర